# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 9: స్వరాష్ట్రంలో పదేండ్లుగా సీఎం కేసీఆర్ సారథ్యంలో జరిగిన అభివృద్ధి, అన్ని వర్గాలకు అందిన సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. గురువారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో భారీ ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 2018 నుంచి 2023 వరకు రూ.2750 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా చేసిన వారు ఎంత మేరకు అభివృద్ధి చేశారో, 2014 తరువాత జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. అభివృద్ధి చేసిన వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మిర్యాలగూడ నియోజకవర్గంలో మారుమూలన ఉన్న 50 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దామరచర్ల మండలం వీర్లపాలెంలో రూ.30వేల కోట్లతో దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక మైన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని, ఇది మరో 4 నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. ఈ పవర్‌ప్లాంట్ పూర్తయితే 4వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని, తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉండబోతుందని అన్నారు.

## ఐదు ఎత్తిపోతల నిర్మాణం

నియోజకవర్గం పరిధిలో రూ.1000కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయించినట్లు చెప్పారు. వీటిలో దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిధిలో మూడు ఎత్తిపోతల పథకాల పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో రెండు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తయితే 50వేల ఎకరాల బీడు భూములు సాగులోకి వస్తాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా పథకం అందనుందని, దీనివల్ల సామాన్యుడు చనిపోయినా ఆ కుటుంబానికి రూ.5లక్షల సాయం అందుతుందన్నారు. దాంతో పాటు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు రూ.3వేలు అందించనున్నట్లు చెప్పారు. పేదలందరికీ రూ.400కే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ ఆరోగ్యరక్ష పథకం ద్వారా రూ.15లక్షలు విలువైన వైద్యం ఉచితంగా అందనుందని తెలిపారు. రైతుబంధును రూ.10వేల నుంచి రూ.16 వేలకు పెంచి అన్నదాతలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇక నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించనున్నట్లు చెప్పారు. అగ్రవర్ణ పేదలకు గురుకులాలు ఏర్పాటు చేసి వారి పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించనున్నామని తెలిపారు. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి మరింత అభివృద్ధి చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసీన్‌అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మార్కెట్ చైర్మన్ బైరం సంపత్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్ధార్థ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, కూరాకుల చినరామయ్య, చిర్ర మల్లయ్యయాదవ్, ధనావత్ చిట్టిబాబునాయక్, మగ్దుంపాషా, ఇరుగు వెంకటయ్య, నూకల సరళాహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, శ్రీవిద్య, ఇరుగు మంగమ్మ, లలితాహతీరాం, సేవ్యానాయక్, పోకల రాజు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు తిలకం దిద్దుతున్న ఆయన సతీమణి జయ



ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు



మాడ్గులపల్లి : నల్లమోతు భాస్కర్‌రావు నామినేషన్ కార్యక్రమానికి బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఓటు వేసే విధానంలో స్వల్ప మార్పులు



ఓటింగ్ విధానాన్ని వివరిస్తున్న అధికారులు

మిర్యాలగూడ, నవంబర్ 9 : పోలింగ్ బూత్‌లో ఓటు వేయలేని వారి కోసం ఎన్నికల కమిషన్ నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసిందని మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓలు, ఏపీఓలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇచ్చిన నూతన గైడ్ లైన్స్‌ను వివరించారు. ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న ఓటరుకు సహాయకుడిగా గతంలో 18 ఏండ్లలోపు వారిని కూడా అనుమతించే వారని, వారికి ఇంకు గుర్తు పెట్టే వారు కాదన్నారు. ఈ ఎన్నికల్లో మాత్రం ఓటరు సహాయకుడు అదే బూత్‌లో ఓటరు అయి ఉండాలని, అతడి ఓటు హక్కును ముందుగా నమోదు వినియోగించుకొని ఉండాలన్నారు. ఓటు వేసినప్పుడు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంక్ పెడతారని, సహాయకుడిగా వెళ్తే కుడిచేతి వేలికి ఇంక్ పెట్టాల్సి ఉంటుందన్నారు. ఒక సహాయకుడు ఒక వ్యక్తికి మాత్రమే ఓటు వేసేందుకు వీలుంటుందని వివరించారు. గతంలో మాక్ పోలింగ్‌ను అరగంట ముందు ఏజెంట్ల సమక్షంలో నిర్వహించే వారని, ఈ ఎన్నికల్లో 90 నిమిషాల ముందు ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభిస్తారని చెప్పారు. బూత్‌లో ఓటరే పోలింగ్ కేంద్రంలో అభ్యర్థి తరుపున ఏజెంట్‌గా ఉండాలన్న నిబంధన గతంలో ఉండేదని , ప్రస్తుతం ఏ ప్రాంత ఓటరైనా ఏజెంట్‌గా ఉండవచ్చని వివరించారు. గతంలో పోలింగ్ ఏజెంట్లుగా ప్రజా ప్రతినిధులను అనుమతించేవారు కాదని, ఈసారి సర్పంచ్, వార్డు సభ్యులు కూడా ఏజెంట్లుగా కూర్చోవడానికి అవకాశం కల్పించారని తెలిపారు

## నేడు అడవిదేవులపల్లి మండల సర్వసభ్య సమావేశం

అడవిదేవులపల్లి, నవంబర్ 9 : మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలాజీనాయక్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మసూద్‌షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని, మండల అధికారులు తగిన సమాచా రంతో రావాలని సూచించారు.

## ఆరో రోజు 16 నామినేషన్లు

మిర్యాలగూడ, నవంబర్ 9 : మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి గురువారం 12 మంది 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆర్ఓ చెన్నయ్య తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నల్లమోతు భాస్కర్‌రావు నాలుగు సెట్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బత్తుల లక్ష్మారెడ్డి, బత్తుల మాధవి, సీపీఎం అభ్యర్థిగా జూలకంటి రంగారెడ్డి, డబ్బికార్ మల్లేశ్‌తో పాటు మరో 8 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. జరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షుడు మారుతీదేవి

# న్యాయ సేవలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు మారుతీదేవి

భువనగిరి అర్బన్, నవంబర్ 9 : ప్రతి ఒక్కరూ న్యాయ సేవలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతీదేవి అన్నారు. జాతీయ న్యాయ సేవల అధికార సంస్థ చట్టం నవంబర్ 9న అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని గురువారం కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి న్యాయ సహాయం అందించడానికే న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం డిసెంబర్ 9న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళి మోహన్, భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు నాగారం అంజయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, పబ్లిక్ ప్రాసెక్యూటర్స్, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల సాధారణ పరిశీలకుడిగా సీఎస్ మహేశ్వరన్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 9 : జిల్లాకు ఎన్నికల సాధారణ పరిశీలకుడిగా సీఎస్ మహేశ్వరన్ నియమితులైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై 8519942273 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ప్రతిరోజూ సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్‌లో అందుబాటులో ఉంటారని, ఎవరైనా ఫిర్యాదులు చేసే వారు కలవొచ్చని తెలిపారు.

# అవంతీపురం వేంకటేశ్వరాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు పూజలు



ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 9: మండలంలోని అవంతీపురం కొండపై వెలిసిన శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్‌కు బయల్దేరు ముందు ఆలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో ఉంచి పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. దేవాలయ పూజారులు గుంటూరు రాధాకృష్ణమాచార్యులు ఎమ్మెల్యే విజయం సాధించాలని ఆశీర్వాదం అందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శరత్‌బాబు, ఎమ్మెల్యే సతీమణి జయ, కుమారులు నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు.